



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఆగస్టు 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కేసీఆర్ ఫామ్ హౌస్ లో క్షుద్రపూజలు' అంటూ పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు: జగదీశ్ రెడ్డి

- కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై జగదీశ్ రెడ్డి విమర్శలు
- ఇద్దరు మంత్రులు అసమర్థులని వ్యాఖ్య
- గోదావరి నీటిని ఏపీకి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపాటు

2లో

## ఓట్ల చోరీపై..సినిమా ఇంకా ఉంది



- ఒక వ్యక్తికి ఒక ఓటు' విధానం రాజ్యాంగానికి మూలస్తంభం
- ఈసీ అమలు చేయడం లేదు
- అందుకే మేం రాజ్యాంగ రక్షణకు పోరాడుతున్నాం: రాహుల్ గాంధీ
- లోక్‌సభను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అభిషేక్ బెనర్జీ



## సంజయ్.. సారీ చెప్పండి!

బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసు

- 'ట్యాపింగ్'లో నాపై నిరాధార ఆరోపణలు
- మీ వ్యాఖ్యలతో నా పరువుకు భంగం
- వారంలో క్షమాపణ చెప్పకపోతే చర్యలు: కేటీఆర్
- లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు
- ఆట మొదలైంది: సంజయ్



## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న జగన్
- అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణ
- పోలీసులే దగ్గరుండి టీడీపీ దౌర్జన్యాలకు కాపలా కాశారని విమర్శ
- ఈ ఎన్నికలను రద్దు చేసి, కేంద్ర బలగాల పర్యవేక్షణలో తిరిగి నిర్వహించాలని డిమాండ్
- అక్రమాలపై ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడి
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈ రోజు ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది: మంత్రి లోకేశ్

- పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్
- భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు
- ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్



## సీబీఐకి 'గట్టు' దంపతుల హత్యకేసు

- మళ్లీ దర్యాప్తు చేయాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశం
- పిటిషనర్ గట్టు కిషన్‌రావుకు భద్రత కల్పించాలని సూచన

2లో

## ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో వీధికుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం

- బహిరంగ ప్రదేశాల నుంచి షెల్టర్లకు మార్చాలని సూచన
- సుప్రీం తీర్పుపై మేనకా గాంధీ తీవ్ర విమర్శలు
- ఇది ఆచరణ సాధ్యం కాదని, పర్యావరణానికి హానికరమని వ్యాఖ్య
- కుక్కలను తొలగిస్తే ఎలుకలు, కోతులు పెరుగుతాయని హెచ్చరిక
- గతంలో పారిస్‌లో జరిగిన ఉదంతాన్ని గుర్తు చేసిన మేనకా గాంధీ



# రైతుల విజ్ఞప్తులు పరిశీలించండి



- రిటర్నబుల్ ప్లాట్లపై ఇబ్బందులేకుండా చర్యలు
- మాస్టర్‌ప్లాన్ ప్రభావితం కాకుండా ఆయా సమస్యలు పరిష్కరించండి
- అధికారులకు చంద్రబాబు ఆదేశం
- రాజధాని నిర్మాణాలపై సమీక్ష
- రికార్డు సమయంలో పూర్తికి నిర్దేశం

అమరావతి, రిటర్నబుల్' ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించాలని, అయితే.. మాస్టర్ ప్లాన్ ప్రభావితం కాకుండా వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ.. వారం రోజుల్లోగా ఈ అంశాన్ని ఒక కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత వైసీపీ హయాంలో రాజధాని పనులు జరగకపోవడంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామగ్రి తుప్పుపట్టిపోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆ ఇసుకను భర్తీ చేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా వివిధ సంస్థలకు చేసిన భూకేటాయింపుల అంశాలపై సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.




## మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి: డాక్టర్ ముువ్వా రామారావు

మిర్యాలగూడ , ఆగస్టు 12:-( వార్త మిర్రర్) : ఆరోగ్యంగా ఉండాలంటే రోజు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ సలహాదారు డాక్టర్ ముువ్వా రామారావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళల్లో రక్త హీనత లేకుండా ఉండాలంటే రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, గుడ్డు, పప్పు మొదలగు ఐరన్, ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు నాలుగు నుండి ఐదు లీటర్ల వాటర్ తాగడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ మాట్లాడుతూ స్త్రీలు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం సమాన అవకాశాలని అంది పుచ్చుకోవాలని తద్వారా స్త్రీలు సాధికారిత సాధించవచ్చన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ సరితరెడ్డి పాల్గొన్నారు



## దేశభక్తిని చాటిన తిరంగా యాత్ర

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 12 .... స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం తార్నాకలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. లాలాపేట ఇసుక భాయ్ వద్ద తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. లాలాపేట శాంతినగర్ తార్నాక మానికేశ్వర్ నగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగిన ఈ తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నివాసానికి చేరుకున్నారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు మేకల సారంగా పాని,వీరన్న, పొచయ్య యాదవ్,శ్రీనివాస్ చారి,ప్రకాష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి గారి ఆశయాలను సాధిస్తాం

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.బూర్గు కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12 : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల్ సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.అనంతరం బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరు మీద నెల రోజుల్లో నిరుపేదలను, అసంఘటిత కార్మికుల ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పేరుతో 62 లక్షల ఓట్లను తీసివేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా మారి బిజెపికి ఓట్లు పడని ప్రాంతాలలో ఏదో ఒక పేరుతోటి ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు.ఈ పరిణామం ప్రజాస్వామ్యం వ్యతిరేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గంగాదేవి సైదులు,రాగిరి కృష్ణయ్య,గోశిక కరుణాకర్,నాయకులు బొడ్డు అంజిరెడ్డి,బోయ యాదయ్య,తూర్పునూరి మల్లేశం,కొండే శ్రీశైలం, బాలరాజు,తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రముఖ గాయకుడు గడ్డం శ్రీనివాస్‌ని సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సామా నగర్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవానికి విచ్చేసిన ప్రముఖ గాయకుడు గడ్డం శ్రీనివాస్ ని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం దగ్గర ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రాపర్తి రవీందర్ నాయి మాట్లాడుతూ మా దైవం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పైన పాటలు పాడి పంపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రామోజీ శ్రీనివాస్ నాయి, సత్యనారాయణ నాయి, గడ్డం సత్యనారాయణ నాయి, ప్రముఖ గాయకుడు గడ్డం శ్రీనివాస్ నాయి , గడల రాజు నాయి, కొండ శీను నాయి, నరసింహనాయి, శివ నాయి, మల్లేష్ నాయి, విజయ్ నాయి, అక్కనపల్లి వీరయ్య నాయి, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఓట్ల చోరీపై..సినిమా ఇంకా ఉంది

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఎన్నికల కమిషన్ (ఈసీ)పై ఓట్ల చోరీ ఆరోపణలను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ మరింత తీవ్రతరం చేశారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు' అనేది రాజ్యాంగానికి మూల స్తంభమని.. ఈ వ్యవహారంలో ఈసీ తన విధి నిర్వర్తించడం లేదని ధ్వజమెత్తారు. సోమవారం ఈసీ ప్రధాన కార్యాలయానికి పాదయాత్రగా బయల్దేరిన ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. మంగళవారం పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సినిమా ఇంకా ఉంది (పిక్చర్ అభీ బాకీ హై)' అని హెచ్చరించారు. కేవలం ఒక్క నియోజకవర్గంలోనే ఓట్ల చోరీ జరుగలేదని.. చాలా ఓట్ల ఇలా జరిగిందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో ఓ పద్ధతి ప్రకారం చేశారని.. ఇది ఈసీతో పాటు తమకూ తెలుసని చెప్పారు. 'గతంలో ఇందుకు ఆధారాల్లేవు. ఇప్పుడు సాక్ష్యాలు ఉన్నాయి. ఒక వ్యక్తికి ఒకే ఓటు అనేది రాజ్యాంగ మూలస్తంభం. దానిని అమలుచేయాల్సిన ఈసీ ఆ పనిచేయడం లేదు. అందుచేత మేం రాజ్యాంగ రక్షణకు పూనుకున్నాం. దీనిని కొనసాగిస్తాం' అని స్పష్టంచేశారు. బిహార్ ఓటర్ల జాబితాలో మింతా దేవి అనే మహిళ వయసును 124 ఏళ్లుగా ఈసీ పేర్కొనటమే గాక, ఆమె తొలిసారి ఓటుహక్కు పొందినట్లుగా చెప్పడాన్ని ప్రస్తావించారు. ఇలాంటి తప్పుడు కేసులు అనేకం ఉన్నాయన్నారు. అంతకుముందు.. బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణపై పార్లమెంటులో చర్చించాలంటూ ఇండీ కూటమి ఎంపీలు పార్లమెంటు భవన సముదాయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారంతా మింతాదేవి ఫొటో, పేరు ముద్రించిన టీ షర్టులు ధరించారు. ఈ నిరసనలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీపీపీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రాతో పాటు డెరిక్ ఒబ్రియాన్ (టీఎంసీ), టీఆర్ బాలు (డీఎంకే), సుప్రియా సూలే



(ఎన్‌సీపీ-ఎసపీ). వామపక్షాల ఎంపీలు పాల్గొన్నారు. రాజీవ్‌కుమార్, జ్ఞానేశ్‌కుమార్ సారథ్యంలో ఈసీ బీజపీ విభాగంగా మారిపోయిందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాలకు కుట్రలు పన్నడమే బీజేపీ చేసే అతిపెద్ద పని అని సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. ఎన్నికలను ప్రభావితం చేయడానికే బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) చేపట్టారని అన్నారు. ఏడాది కిందట చేపట్టాల్సిన ఈ సవరణ ప్రక్రియను.. ప్రతిపక్షాల ఓట్లను తొలగించడానికి ఉద్దేశపూర్వకంగా ఇప్పుడు చేపట్టారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తనకున్న రాజ్యాంగ ప్రతిపత్తిని దుర్వినియోగం చేస్తోందని ఆర్‌జేడీ నేత, బిహార్ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు. ఓటర్ల ప్రత్యేక సవరణను ఆయన మంగళవారం పట్నాలో తప్పుబట్టారు.

**లోక్‌సభను రద్దు చేయాలి: అభిషేక్**

ఓటర్ల జాబితాల్లో అవకతవకలు ఉన్నాయని ఈసీ భావిస్తే.. మొదట ప్రధాని మోదీ, ఆయన మంత్రివర్గం రాజీనామా చేయాలని టీఎంసీ లోక్‌సభాపక్ష నేత అభిషేక్ బెనర్జీ డిమాండ్ చేశారు. లోక్‌సభను రద్దుచేయాలన్నారు. ఎంపిక చేసిన రాష్ట్రాల్లో కాకుండా దేశవ్యాప్తంగా 'సర్' చేపట్టాలని స్పష్టంచేశారు. బిహార్, బెంగాల్లో ఓటర్ల హక్కులను అణచివేసేందుకే తాజాగా సవరణ చేపట్టారని కోల్‌కతాలో ఆరోపించారు. గుజరాత్, యూపీ, మధ్యప్రదేశ్, తమిళనాడుల్లో ఎందుకు చేపట్టలేదని నిలదీశారు.ద'ఓటు చౌర్యం'పై కాంగ్రెస్ పార్టీ ఈ నెల 14న దేశవ్యాప్తంగా 'లోక్ తంత్ర బచావో' పేరుతో కాగడ ర్యాలీలకు పిలుపునిచ్చింది. అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ అంశంపై మంగళవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, భన్వర్ జితేంద్ర సింగ్, గులాం అహ్మద్ మిర్, అజయ్ మాకెన్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎన్ఎసయూఐ నేత కన్హయ్యకుమార్ ఇండీ కూటమి భవిష్యత్ కార్యాచరణ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ నెల 14న 'లోక్ తంత్ర బచావో మశాల్ మార్చ్', 22 నుంచి సెప్టెంబరు 7 వరకు అన్ని రాష్ట్రాల రాజధానుల్లో 'ఓటు దొంగలు.. అధికారపీఠాన్ని వదిలేయండి' నినాదంతో ర్యాలీలు, సెప్టెంబరు 15 నుంచి నెలరోజుల పాటు ఓటుహక్కు రక్షణ కోసం సంతకాల సేకరణ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ పోరాటంలో ఇండీ కూటమి సమష్టిగా పనిచేస్తుందని చెప్పారు. అంతకు ముందు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గం వంటి వాటిని పరిగణనలోకి తీసుకుంటే.. ఓట్ల చౌర్యంతో కాంగ్రెస్ 48 లోక్‌సభ స్థానాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతుల విజ్ఞప్తులు పరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

రికార్డ్ టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువుకంటే ఆరు మాసాల ముందే పనుల్ని పూర్తిచేయాలని సూచించారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. రాజధాని ఎల్పీఎస్ లేఅవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్టులు లాంటి ట్రంక్ ఇన్‌ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చిచెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. రియల్ టైమ్‌లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామన్నారు. ఆటోపైలట్ మోడ్‌లో పనులు జరగాలని సూచించారు. రాజధానిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు అనుమతులు వేగంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే, ఇప్పటి వరకు రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏ మేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్‌పోర్టు, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని, ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్దఎత్తున రావాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలను పూర్తిచేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు. దేశంలోని అత్యుత్తమ 10రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా మార్చేందుకు విద్యుత్ వాహనాల(ఈవీ)ను



ప్రోత్సహించాలన్నారు. సీడ్ క్యాపిటల్, క్యాపిటల్ సిటీ, క్యాపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.



## జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్‌బాల్‌కి ఎంపికైన ఉప్పరి నరేష్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చెన్నైలోని రామకృష్ణ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయికి సీనియర్ అసోసియేషన్ క్రికెట్ బాల్ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైన వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన ఉప్పరి నరేష్ సాగర, జాతీయస్థాయి కి ఎంపికైనారు, ఉప్పరి నరేష్ సగరకు తెలంగాణ సగర సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, మహిళా సంఘం నాయకులు, నరేష్ సగరకు శుభాకాంక్షలు తెలిపారు



## రాష్ట్ర అధ్యక్షుని కలిసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12 : చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ బూత్ ల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులతో చౌటుప్పల్ మండలం మున్సిపాలిటీ లోని సమస్యల పై బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు గారి నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తోకల సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ను పోలీసులు హౌస్ అరెస్ట్ తీవ్రంగా ఖండించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కుమార్ మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం ఉపాధ్యక్షులు నల్ల శివప్రసాద్,గుండెబోయిన వెను యాదవ్,బూత్ అధ్యక్షులు కనుగు శేఖర్ సత్తి రెడ్డి,దామోదర్ రెడ్డి,బొల్లమోని నరసింహ,మార్గం స్వామి, తదితరులు పాల్గొన్నారు..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి

పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని రౌడీల రాజ్యం దిశగా నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ, అధికారులను చెప్పుచేతల్లోకి తీసుకుని, పోలీసులను వాడుకుని, ఈ ఎన్నికను తీవ్రవాదుల మాదిరిగా హైజాక్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా గాయపరిచిన ఈరోజు నిజంగా ఒక బ్లాక్ డే అని జగన్ అభివర్ణించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధీనంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం క్షుద్ర రాజకీయానికి తెరలేపిందని జగన్ విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఓటర్లకు దూరంగా మార్చారని ఆరోపించారు. "నిన్న రాత్రి నుంచే బయట ప్రాంతాలకు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లోకి చొరబడి, తెల్లవారుజాము నుంచే బూత్‌లను ఆక్రమించుకున్నారు. మా ఏజెంట్లపై, మహిళలపై దాడులు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరిమికొట్టారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయించారు," అని జగన్ వివరించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే టీడీపీ నేతల అక్రమాలకు దగ్గరుండి కాపలా కాశారని, డీఐజీ కోయ ప్రవీణ్ వంటి అధికారులు ఈ అక్రమాలను ప్రోత్సహించారని ఆయన ఆరోపించారు. తన 15 నెలల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారని, ప్రజల మద్దతు కోల్పోయారనే భయంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలను నాశనం చేశారు. విద్యార్థులకు ట్యాబులు, విద్యా దీవెన వంటి పథకాలను రద్దు చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు, ఇసుక, మట్టి, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. ఇలాంటి పాలన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఆ నమ్మకం లేదు కాబట్టే ఈ అరాచకాలకు దిగారు," అని ఆయన అన్నారు. రెండు చిన్న జడ్పీటీసీ స్థానాల కోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముందని జగన్ ప్రశ్నించారు. 2017 నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే అక్రమాలు చేసి గెలిచినా, ఏడాదిన్నర తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు.

# బుషిపాక గణేష్‌కు ఓయూ డాక్టరేట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 12.. ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్రం డిపార్ట్ మెంట్ లో కృష్ణ చైతన్య పర్యవేక్షణలో (తెలంగాణలో లో దళితుల యొక్క సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని దళితులకు దళిత బంధు పథకం ఎలా ఉపయోగపడింది) అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా బుషిపాక గణేశ్ కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టర్ రేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా. బుషిపాక గణేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం ముషిపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొన్నారు.సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో కీలకంగా పని చేసి వర్గీకరణ సాధించే వరకు పని చేయడం జరిగింది, ప్రస్తుతం కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ లో పని చేస్తున్నాను ,మా తల్లీతండ్రులు బుషిపాక యాదగిరి, ఎల్లమ్మ కూలి పనులు చేసుకుంటూ నా యొక్క ఉన్నత చదువుల కోసం వారు పడ్డ శ్రమ జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు. మరియు నా పీహెచ్డీ పూర్తి అయ్యే వరకు సహకారము అందించిన నా జీవిత భాగస్వామి బుషిపాక అనితకి మరియు అధ్యాపక బృందానికి, రిటైర్డ్ ప్రొఫెసర్స్ కు మరియు నా తోటి స్కాలర్స్,. మిత్రులకు ,శ్రేయోభిలాషులకు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.



# గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో గ్రామపంచాయతీ వద్ద నిరసన

**గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.**

**ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.**

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 12( వార్త మిర్రర్ ) : గుజ్జ గ్రామంలో గత 20 రోజులుగా తాగునీరు వాడుకనీరు రాకపోవడం, వీధి దీపాల సమస్య అనేక సమస్యలు ఉండడంతో గుజ్జ గ్రామ,బిఆర్ఎస్,బిజెపి,టిడిపి పార్టీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, గ్రామ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో గుజ్జ గ్రామ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ వద్ద ధర్నా చేపట్టారు, దశాబ్దాలుగా గుజ్జ గ్రామానికి, గుజ్జ నుండి చల్మడ ,గుజ్జ నుండి ఏపూరి ,గుజ్జ నుండి లింగ వారి గూడెం ,గుజ్జ నుండి కోతులారం లింక్ రోడ్లు కూడా నిర్మాణం లేదు, ఎమ్మెల్యే స్పందించి గ్రామాన్ని ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు, స్పందించిన సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీవో నరసింహారావు, కార్యదర్శి లింగస్వామి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, బిజెపి మండల నాయకుడు కుకుడాల మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మైలా యాదవ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ రాచకొండ రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎలిజాల శ్రీను,బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, మాజీ వార్డ్ మెంబర్ చాడ రాములు, దేవాలయ మాజీ చైర్మన్ ఎనుగుల చిరంజీవి,చాడ అంజయ్య, మల్లె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్వి మునుగోడు



నియోజకవర్గ కార్యదర్శి గుమ్మల్ల ప్రవీణ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పగిళ్ల శ్రీకాంత్, శ్రీపతి నరసింహారెడ్డి, బొల్లెపం ఎల్లయ్య, చాడ నరసింహ, బంగారు వెంకటేష్, చాడ శ్రీశైలం, ఏర్పుల గాలయ్య, ఉప్పలపల్లి యాదయ్య, కుకుడాల ఆదిరెడ్డి, ఎన్న నర్సిరెడ్డి,మంగ నరసింహ,కోర్ల సత్తిరెడ్డి, దోటి సుధాకర్, పోలోజు వెంకటేష్, ఏనుగుల బాబు, వసుకుల ముత్యాలు,వెలిజల శ్రీను, మేకల అంజయ్య, బోయ మల్లయ్య, ఎర్ర నాగేషు, బొల్లెపం ముత్తయ్య,గంట గోపాలు,గోపరాజు లింగస్వామి, పర్సనబోయిన శంకర్ ,శ్రీపతి సమరసింహారెడ్డి, ఎర్రగాలయ్య, నీలా అంజయ్య, ఏనుగుల రాములు, షేక్ సయ్యద్ అలీ,దోడ అంజిరెడ్డి, గంగాదేవి కిష్టయ్య, బాలరాజు, గడ్డం సాలయ్య ,ఎనుగుల వెంకటయ్య పాల్గొన్నారు.

# రాచాలపల్లి గ్రామంలో జనసురక్షా-సామాజిక భద్రత,రీ-కెవైసీ శిబిరం

**- ముఖ్య అతిథిగా అమిత్ శ్రీ వాత్సవ**





కల్వకుర్తి ఊర్కొండ ఆగస్టు 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని మధారం యూకో బ్యాంకు ఆధ్వర్యంలో రాచాలపల్లి గ్రామంలో పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకు జనసురక్షా - సామాజిక భద్రతా పథకాలు రీ-కెవైసీ శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్, వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రధానమంత్రి జనసురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామస్థులు ఈ పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత లభిస్తుందని గుర్తించారు. అలాగే రీ-కెవైసీ ప్రక్రియలో అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా బ్యాంక్ సేవలను నిరంతరంగా పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో యూకో బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ అమిత్ శ్రీవాస్తవ్,జోనల్ మేనేజర్ శ్రీ ఎన్. శ్రీకాంత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ శక్తి సింగ్, మధారం బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఆర్. హరిశ్చంద్ర ప్రసాద్, ఊర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల మహొత్సవానికి ప్రత్యేక ఆహ్వానం

**మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరికి**

**ఆహ్వాన పత్రాన్ని అందించిను అంబేద్కర్ సంఘం నాయకులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.50,116/- ఇచ్చి సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి - సుష్మా దంపతులకు అంబేద్కర్ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ... గ్రామంలో ఈనెల 18 నుండి 21 వరకు జరిగే ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, బోనాల మహొత్సవ పండుగ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరుకావాలని శాలువాలతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందించిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ ,కోశాధికారి గుండమల్ల రమేష్, సహయ కార్యదర్శి గుండమల్ల నరేష్, సంస్కృతిక కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు,సంఘ సభ్యులు గుండమల్ల బాలకృష్ణ, మందుగుల శ్రీనివాస్,గుండమల్ల లింగస్వామి,ఏము గాలయ్య,గుండమల్ల కిరణ్ కుమార్ మరియు యువజన సంఘం సభ్యులు గుండమల్ల సతీష్, గుండమల్ల నాగారాజు,ఈసం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడ పాఠశాలలో ఘనంగా ఎ ఐ ఎస్ ఎఫ్ 90 వ ఆవిర్భావ దినోత్సవం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : అఖిల భారత విద్యార్థి సమైక్య ఎ. ఐ. ఎస్ ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని శేర్లింగంపల్లి మండల ఆధ్వర్యంలో కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది.ఈ ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి ధర్మ తేజ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశ కోసం పొత్తిలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని దేశం కోసం పోరాడినటువంటి విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం మొట్టమొదటి విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ అని గర్వంగా మనం చెప్పుకోవచ్చు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆజాద్ ల ఇంక ఎందరో అమర వీరుల ఆశయ సాధన కోసం బద్రుద్దిన్ ద్దీన్, ప్రేమ్ నారాయణ భార్గవ్, నాయకత్వాన ఆవిర్భవించడం జరిగింది. పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్రనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటం సాగిస్తూ గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటాలు కొనసాగుతున్నాయి.నాటి నుండి నేటి వరకు అనేక మైనటువంటి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వ విద్య, విద్యాలయాల అభివృద్ధి , పేద బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యార్థుల మేలు కోసం మాట్లాడుతుందని అన్నారు, ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ విద్యా విధానం హవా కొనసాగుతుంది వాటిని అదుపు పెట్టడంలో ప్రభుత్వ



అధికారులు చూసి చూడనట్టుగా ఉంటూ ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రభుత్వ విద్యకు ద్రోహం చేస్తూ డబ్బుంటే హై హై డబ్బు లేదంటే నహి నహి ఉన్నట్టుగా పేద విద్యార్థి జీవితాలు కొనసాగుతున్నాయి. ఈ దోపిడీ విద్యా విధానం కి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని శేర్లింగంపల్లి మండల కార్యదర్శి తేజ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## యువత విలువలతో కూడిన జీవితాన్ని గడపాలి, మంచి పౌరులుగా ఎదిగి దేశానికి సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించు కుని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ యువత దేశానికి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని దేశానికి, సమాజానికి వెన్నుముక్క లాంటి వారు కొత్త ఆలోచనలు, కొత్త మార్పులను తీసుకొస్తారు కాబట్టి యువత తమ శక్తిని ప్రతిభను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, నైపుణ్య శిక్షణ, విద్య, ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకొని తమ జీవితాలను సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు, యువత విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని మంచి పౌరులుగా ఎదిగి దేశానికి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు





## తిరంగా పతాకాన్ని గర్వంగా ఎగురవేద్దాం, దేశభక్తిని చాటుదాం

**::: రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ ఆగస్టు 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జడ్చర్ల కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం,నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్భర్ భారత్ కు ఇది నిదర్శనం అని అన్నారు. ప్రతి పౌరుడికి గర్వపడేలా ఆపరేషన్ సింధు అఖండ విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ పేద, ధనిక, చిన్న, పెద్ద, అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పై త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గుల్లని పోచమ్మ ఇటీవల మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 /వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## మున్సిపల్ కార్యాలయంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం

**::: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

మిర్యాలగూడ ఆగస్టు 12:- (వార్త మిర్రర్) : ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ వినియోగంకై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించడంతో మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ ఈ మేరకు చర్యలు చేపట్టారు. మునిసిపల్ కార్యాలయ భవమూడో అంతస్తులో సోలార్ ప్లేట్స్ ఏర్పాటు చేసేందుకు ఎంత స్థలం అవసరం ఉంటది అనే విషయమై కొలతలు వేశారు. మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయంలో విద్యుత్ ఎంత అవసరం అనేది లెక్కలు వేశారు. ప్రస్తుతం మునిసిపల్ కార్యాలయానికి విద్యుత్ బిల్లు 23,000 నుండి రూ. 30,000లు సంవత్సరానికి రూ.2:50లక్షలనుండి రూ. 3,00,000, వరకు వస్తున్నది. మొత్తమ్మీద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, విద్యుత్ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ రెడ్డిలు ప్లాంట్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రధాన రోడ్డు సాగర్ రోడ్డు బట్టర్ ఫ్లై లైట్లకు సౌర విద్యుత్ సరఫరా గురించి పరిశీలించనున్నట్టు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.



## ఫలహారం బండి వేడుకలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపులో హనుమాన్ యూత్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని యూత్ సభ్యులుశాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం అంగరంగా వైభవంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల నృత్యాలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, హనుమాన్ యూత్ మహేష్ చారీ, సుధాకర్, రవి, ప్రభాకర్, రాజు, కృష్ణ, బ్రమ్మ చారీ, రంగస్వామి, రమేష్, ప్రవీణ్, మరియు శ్రవణ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేసి

## ఈ వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

## సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ, ఆగస్టు 12:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్లో ఉన్న అంతర్గత డ్రైనేజీ పనులను, వాటర్ సప్లై పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలలో సుమారు 1200 కోట్లతో అంతర్గత డ్రైనేజీ వాటర్ సప్లై పనులను సంవత్సర క్రితం ప్రారంభించారని ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అంతర్గత డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తోవ్వారని అలాగే వదిలేయడం వల్ల గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యాన్ హోల్లు రోడ్లపై అడ్డంగా ఉన్నాయని దాని కారణంగా వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని పేర్కొన్నారు. వాటర్ పైప్ లైన్ ల కోసం తవ్వి వదిలేసారని వెంటనే వాటిని పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుత వర్షాకాలం నడుస్తున్నందున విష జ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయాలని సూచించారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, చారి, వాడపల్లి రమేష్ , బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆలగడప లో ఈనెల

## 13న ఉచిత పశు వైద్య శిబిరం



మిర్యాలగూడ ఆగస్టు 12:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ఆలగడప పశు వైద్యాశాల ఆధ్వర్యంలో గ్రామంలో ఈ నెల 13న ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆలగడప పశు వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ పశు వైద్యులు అన్ని రకాల పశువులకు నట్టల మందు వేస్తామని తెలిపారు. అదేవిధంగా గర్భ సంబంధించిన వ్యాధుల పరీక్షలు, చూలు పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామన్నారు. అదేవిధంగా కృత్రిమ గర్భ ఉత్పత్తి ప్రక్రియ చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు. వ్యవసాయ, పాడి రైతులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




## నిందితులను పట్టుకునేందుకు

## ప్రత్యేక బృందం ఏర్పాటు : సీపీ అవినాష్ మహంతి...

చందానగర్ వార్త మిర్రర్ : చందానగర్ ఖజానా జ్యువెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు.చోరీ ఘటనపై మాట్లాడిన సీపీ.. 10.35 గంటలకు బైక్ లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్క్ లు ధరించి షాప్ లోకి చొరబడ్డారని, అందులో ముగ్గురి వద్ద గన్ లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్ లోనే ఉన్నారని, షాప్ లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీ టీవీ కెమెరాపై కాల్పులు జరిపారని, అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరిపారని, అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్ లు దొరికాయని అన్నారు. నిందితులు షాప్ లో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, స్పాట్ లో దొరికిన వెండి వస్తువులను దోచుకెళ్లారని, ఎంత మొత్తంలో చోరీ జరిగింది అనేది ఇంకా స్పష్టత లేదన్నారు సీపీ అవినాష్ మహంతి. నిందితులనుపట్టుకునేందుకు 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల జిల్లాల పోలీసులను, టోల్ గేట్ల వద్ద కూడా ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

### హస్తినాపురం చౌరస్తాలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు సీతారాం నాయక్



ఎల్బీనగర్ 12 ఆగస్టు: భారతదేశ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ ప్రభుత్వ పాలన వ్యతిరేకంగా పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు మెగావత్ సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హస్తినాపురం చౌరస్తా సిగ్నల్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బాల్ రాజు, భవాని నీల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రమే లక్ష్యంగా బ్రిటిష్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా పోరాడుతూ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరం బెనారస్ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ఆజాద్ ల లాంటి ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బాబ్రూద్దీన్, ప్రేమ్ నారాయణ, భార్గవ్ ల నాయకత్వంలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చెర తెర నుంచి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత పోరాటంలో పిడికిలెత్తి బిగించి స్వాతంత్రం జన్మ హక్కు అంటూ చాటు చెప్పి గర్జించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి సంఘం ఏర్పడి విద్యా పరిరక్షణ విద్య విధానం తో పాటు కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటం సాగిస్తూ 89 వసంతాలు పూర్తిచేసుకుని 90 వసంతంలో అడుగు పెట్టిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈ దేశం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నారని ఆరోపించారు. ఏ ఏసు వీరోచిత పోరాటాలతో 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటు హక్కు కల్పించే విధంగా పోరాటం చేసిందని, మళ్లీ దేశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటంగా ఏఐఎస్ఎఫ్ చరిత్ర నిలిచిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, హాస్టల్ విద్యార్థులకు మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచించడంలో ఏఐఎస్ పోరాటం విరోచితమని ఆయన అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి ఒక భాగంగా ఆలోచన చేస్తుందని దీనిపై విద్యార్థి ఉద్యమాలు మరింత చేయాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాలపై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో పేదలకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటీ కరణ పేరుతో విద్య వ్యవస్థను పూర్తిగా వ్యాపార వ్యవస్థగా మార్చడంలో ఈ ప్రభుత్వాలు కుట్ర పన్నారని విమర్శించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏకమై వారి హక్కుల కోసం పోరాటం చేసే రోజులు ఉన్నాయన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ సరూర్నగర్ మండల కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడం దారుణం అన్నారు. బి.యన్.రెడ్డి డివిజన్లో చూస్తే అధ్వానంగా ఉందని, కనీస సౌకర్యాలు లేకుండా మారాయని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మరింత ఉద్యమాలు నిర్వహించడానికి విద్యార్థులను చైతన్యం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్, రేణుక, ఉష, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ చివరి భూములకు నీరు అందించాలి

### లిఫ్టుల విద్యుత్ లైన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి: శశిధర్ రెడ్డి



మిర్యాలగూడ ఆగస్టు 12:-( వార్త మిర్రర్) నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగు నీరు అందించాలని తెలంగాణ లిఫ్టు రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయ బావుల మోటర్లు కు కలిపి ఒక్కటే లైన్లు ఉండటం వలన వ్యవసాయ బావులకు మాదిరిగానే, లిఫ్టులకు 9 గంటలు విద్యుత్ అందించేవారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు బిడ్లుగా ఉండేవన్నారు. సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చివరి భూములకు నిరందించే కొరకై అనేక పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ఎస్పీ శాఖ నిధుల ద్వారా సబ్స్టేషన్ల నుండి నేరుగా ప్రతి లిఫ్టుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి కొంత కాలం వరకు చివరి భూములకు నీరు%ఎ% అందించారు. కానీ 2022- 23 లో సాగర్ ప్రాజెక్టులో నీరు లేనప్పుడు లిఫ్టులు ఖాళీగా ఉన్నప్పుడు దాని సాకుతో వ్యవసాయానికి మంజురైనా ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా విద్యుత్తు లైను వేయకుండా లిఫ్టుల పైనే లైన్లు వేసి విద్యుత్ అధికారులు చేతులు దులుపుకున్నారు. దీనిపై లిఫ్ట్ రైతంగం అభ్యంతరం తెలిపినప్పటికీ మా శాఖ లైన్లు, మా ఇష్టం మాకు తెలుసులే...మీకు కావలసింది కరెంటే గదా అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆరోపించారు. అలాగే వారి నిర్లక్ష్యం వలన లిఫ్టు రైతులకు నిరంతరం కరెంటు అందించే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక చివరి భూముల బిడ్లుగా మరే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే లిఫ్టులకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు నైనా తొలగించాలని, లేకపోతే లిఫ్టులకు ప్రత్యేక లైన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లిఫ్టులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని లిఫ్టు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, భాషా పాల్గొన్నారు.

## సామనగర్లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సామా నగర్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం, రాపర్తి రవీందర్ నాయి ఆధ్వర్యంలో మంగళవారం ముత్యాలమ్మ తల్లి కి అత్యంత భక్తి శ్రద్ధలతో, డప్పుల వాయిద్యాలతో ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమ లతో చీరలు అమ్మవారికి సమర్పించి, మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి ముత్యాలమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లికి బోనంతో నైవేద్యం సమర్పించారు, అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ తమ భక్తిని చాటుకున్నారు, తమ కోరికలు నెరవేరాలని అమ్మవారిని వేడుకున్నారు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు రామోజీ శ్రీనివాస్ నాయి, సత్యనారాయణ నాయి, గడ్డం సత్యనారాయణ నాయి, ప్రముఖ గాయకుడు రచయిత గడ్డం శ్రీనివాస్ నాయి, గడల రాజు నాయి, కొండ శీను నాయి, నరసింహులు నాయి, అక్కనపల్లి వీరయ్య నాయి, విజయ్ నాయి, మల్లేష్ నాయి, శివ నాయి తదితరులు బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు

## ప్రపంచంలో ప్రతి మార్పుకు, నూతన ఆవిష్కరణలకు సామాజిక అభివృద్ధికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయి




మిర్యాలగూడ ఆగస్టు 12:-( వార్త మిర్రర్) గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి, మనిషి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, జ్ఞానానికి, అభివృద్ధికి అవి మార్గదర్శకాలని, కనుక ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించుకొని తమ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా కళాశాలలో గ్రంథ పాలకులు శ్రీ పి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహింపబడిన జాతీయ గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం గ్రంథాలయాన్ని దర్శించడం వలన వారు భావి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మార్పుకు, జరిగిన ప్రతి ఉద్యమానికి గ్రంథాలయాలు ఊపిరి పోసి, ముందుకు తీసుకెళ్ళి, సామాజిక పరిణామాలకు కారణమయ్యాయన్నారు.గ్రంథ పాలకులు పి.నాగరాజు మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని, వారు సూచించిన పద్ధతులను ఇప్పటికీ భారతదేశంలో అనేక గ్రంథాలయాలు పాటిస్తున్నాయని, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది, ఉద్యోగ సాధనలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని కలిసి

## తన కుమారుడి వివాహానికి ఆహ్వానించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్రెడ్డి

### తన వివాహానికి హాజరు కావాలని

### రాహుల్ గాంధీకి శుభలేఖను అందజేసిన

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి



ఎల్బీనగర్, 12 ఆగస్టు :తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి - దివ్య రెడ్డిల వివాహ వేడుక ఈనెల 17వ తేదీన శంషాబాద్ జిఎంఆర్ అరేన లో జరగనున్న సందర్భంగా ఢిల్లీలో రాహుల్ గాంధీ కి ఆహ్వాన శుభ లేకను అందించి వివాహానికి ఆహ్వానించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిలు ఢిల్లీలో రాహుల్ గాంధీ నివాసంలో కలిసి తమ వివాహ వేడుకలకు హాజరుకావాలని కోరారు.

## ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 12 : అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య ఉత్తమ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమర యోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం, సమరయోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదతర మహనీయులు పేరిట పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. సామాజిక సేవా, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం, జానపద, శాస్త్రీయకళలు, సాహిత్యం, సంగీతం, గానం, నాట్యం, చిత్రకళ, ఫోటో గ్రఫీ, నీటిని, దర్శకత్వం, విద్య, వైద్యం, క్రీఋూ, వృత్తి కళ, సినిమా రంగం, షార్ట్ ఫిలిం, యూట్యూబర్స్, గ్రామ సేవా సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు, నటన రంగం తదితర రంగాలకు చెందిన వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగష్టు 20 తేదీ 2025 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అవార్డ్ ను ప్రధానం అందించే వేదిక రవీంద్ర భారతి 28-8-2025 తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 6302908528 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. షరతులు వర్తిస్తాయని తెలిపారు.



## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 12 : ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన భారతం దేవమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి, హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల, మున్సిపల్ సిబ్బంది రజాక్, గంగారెడ్డి, శేఖర్, నరేష్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్, బొద్దుల శివ కుమార్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై డ్రైవర్లకు శిక్షణ

మిర్యాలగూడ , ఆగస్టు 12:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు పరవేక్షణలో (ఆర్ఆర్ఆర్)రోడ్డు సేఫ్టీ, రూల్స్, రెస్పాన్సిబిలిటీ అనే దానిపై పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆఫీస్ లో నిర్వహించగా 150 మంది డ్రైవర్స్ పాల్గొన్నారు. నల్గొండ జిల్లా పోలీస్ కళాబృందంతో అవగాహన, కళా, రూపాలతో, పాటల ద్వారా కార్యక్రమం చేపట్టారు. అదేవిధముగా, హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు గోల్డెన్ అవర్ లో సి పి ఆర్ ఎలా చేయాలనే దానిపై వాలంటీర్ల సహాయంతో హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ అవగహన కల్పించారు. అనంతరం డ్రైవింగ్ చేసే విధి విధానంపై డ్రైవర్స్ తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి.ప్రసాద్, ఒకటో, రెండో పట్టణ ఇన్స్పెక్టర్స్ మోతిరామ్, రెండవ పట్టణ సోమ నర్సయ్య, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్, డిటీఆర్బి నల్గొండ కెఎం.రాజు, లారి అసోసియేషన్ కార్యదర్శి సురేష్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి, కళాబృందం, సహకరించిన లారి అసోసియేషన్, డ్రైవర్స్ కు, డిఎస్పి అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 12 ( వార్త మిర్రర్ ):పుట్టపాక ప్రాథమిక పాఠశాలను సందర్శించిన గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవితా విద్యాసాగర్విద్యా వాలంటరీ నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని హామీస్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు కూడా అందజేస్తా కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండలో ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్

### ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు

### ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్



దేవరకొండ ఆగష్టు 12 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం మాట్లాడుతూలి....భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని,భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కొమ్ము భాను,దాసరి శివ,సైదులు,నారిమల్ల స్టాలిన్, హన్మంత్,వినయ్, మహేష్, కిరణ్, మధు, అనూష, మాదవి అంజలి,బన్నీ,శృతి, శ్రావ్య, అనుష, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## చందా నగర్ బ్రాంచ్ 'ఖజానా'లో భారీ చోరీ..




చందా నగర్ వార్త మిర్రర్ : మహా నగరంలో మంగళవారం భారీ దోపిడీ జరిగింది. చందానగర్లో ని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు.షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి హుడాయించారు కేటుగాళ్లు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు.కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కేపీఎచ్ బీ లో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌నూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు తెలిపారు. KPHPలో 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది.

## కనీస వేతనాల సలహా మండలి సిఫారసులు అమలు చేయాలి...

### వేతనాల పెంపులో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలి...

### 2021లో విడుదల చేసిన ఐదు ప్రిలిమినరీ జీవోలను గెజిట్ చేయాలి...

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ...



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సవరిస్తూ 2021లో విడుదల చేసిన ఐదు ప్రిలిమినరీ జీఓలను యధాతథంగా గెజిట్ చేయాలనీ, కనీస వేతనాలపై వేసిన సబ్‌కమిటీ కాలయాపనకు స్వస్తి చెప్పాలని,వేతనాల పెంపులో సుప్రీం కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోల విడుదల కోసం మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ మేరకు డిప్యూటీ లేబర్ కమిషనర్ జి బి ఎన్ స్వామి కు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ విడుదల చేసిన ఐదు పిలిమినరీ జీవోలను వెంటనే గెజిట్ చేయాలని మిగిలిన 68 షెడ్యూల్డ్ పరిశ్రమల జీఓలను వెంటనే విడుదల చేయాలని కోరారు.కనీస వేతనాల సవరణకు సుప్రీం కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని,కనీస వేతనాల సలహా మండలి ప్రతిపాదనలు పక్కనపెట్టి కేబినెట్ సబ్ కమిటీ చేస్తున్న కాలయాపనకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రమేర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతన సలహా మండళ్లు చేసిన సూచనలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తప్పుబట్టారు.2016 నుంచి 2021 వరకు సాగిన కనీస వేతనాల సలహా మండలి సూచనలతో 2021లో ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవోలను జారీ చేసిందనీ,ఆ తర్వాత యాజమాన్యాల ఒత్తిడితో గెజిట్ చేయకుండా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు.షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు జారీ చేసిన జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల ప్రతి నెలా రూ.6 వేల కోట్లు నష్టపోతున్నారని వాపోయారు. ఇలా కార్మికుల శ్రమ దోపిడీని ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలకడం అన్యాయమని పేర్కొన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక చర్యను విడనాడి కనీస వేతనాల సలహా మండలి సిఫారసుల ప్రకారం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, పవర్లూమ్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజ పాల్గొన్నారు.

## రైతు బీమా గడువు పొడిగించాలి సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12చౌటుప్పల్ మండలంలోని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ రైతు బీమా దరఖాస్తు గడువు మూడు రోజుల సమయం ఉండడం వలన రేపటితో గడువు ముగుస్తుంది. కావున రైతులు బ్యాంకుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ కొంతమంది రైతులు కొన్ని కారణాల వల్ల అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఆలోచన చేసి రైతు బీమా దరఖాస్తు గడువు పొడిగించాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ప్రకటన ద్వారా కోరుతున్నాను..



## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి, రోడ్డు ప్రమాదాలను నిలువరించాలి

మిర్యాలగూడ , ఆగస్టు 12:-( వార్త మిర్రర్) ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ కోరారు. మంగళవారం రాత్రి మిర్యాలగూడ మండలం కృష్ణాపురం, గూడూరు గ్రామంలో ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్యలు గురించి మిషన్ ఆర్ఆర్ఆర్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఏం.లక్ష్మయ్య, నల్గొండ డిటీఆర్బి కేఎం రాజు, జాగృతి కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ హుసేన్, ఇఎంఆర్ఐ డాక్టర్ సైదులు, స్వప్న, అదేవిధంగా, డిటీఆర్బి సిబ్బంది, రూరల్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో 150 మంది కిష్టాపురం, గూడూరు గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు.





## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 12 ... మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిర్యాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవత బోనాలు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో, డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల వీరంగంతో, శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, అధ్యక్షులు జిల్లా లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ సుమన్, రవి నాయక్, సప్పిడి రాజు, వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు పలువురు భక్తులు పాల్గొన్నారు.